గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె.సురేందర్

క్రిమినల్ అప్పీల్ నెం.31/2021

తీర్పుః

1. అప్పీలుదారుడు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టము, 2012 (సంక్షిప్తంగా 'చట్టము') లోని సెక్షన్ 11 (1) ఆర్/డబ్ల్యూ సెక్షన్ 12 కింద నేరానికి పాల్పడినందుకు దోషిగా నిర్ధారించబడ్డాడు మరియు రెండు సంవత్సరాల పాటు కఠినమైన జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ సూర్యపేటలోని అత్యాచారం మరియు పోస్కో చట్టము కేసులను పరిష్కరించడానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు, S.C.No.105/2017లో తీర్పు జారీ చేసింది. దానితో వ్యధితుడు ప్రస్తుత అప్పీల్ దాఖలు చేశాడు.

2. బాధితురాలు/పి.డబ్ల్యూ.1 యొక్క కేసు ఏమిటంటే,ఆమె ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఇంటర్మీడియట్ పరీక్ష పూర్తి చేసిన తరువాత, ఆమె తన గ్రామానికి వెళ్లింది. 27.04.2017తేదీకి రెండు నెలల ముందు జాతర (ప్రజల మతపరమైన సమావేశం) ఉండింది. అదే రోజు, అర్ధరాత్రి అప్పీలుదారు ఆమెఇంటికి వెళ్లి ఆమెను మేల్కొల్పడానికి ప్రయత్నించాడు. పి.డబ్ల్యూ 1. ప్రశ్నించగా, అతను పారిపోయాడు. అదే రోజున, పి.డబ్ల్యు. 1 యొక్క తల్లిదండ్రులైన,P.Ws. 2 మరియు 3 లు అప్పీలుదారుని మందలించారు. అప్పీలుదారు వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. 27.04.2017న ఉదయం 7 గంటలకు పి. డబ్ల్యూ.1 కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళినప్పుడు, అప్పీలుదారు ఆమె చేతిని పట్టుకుని ఆమెను సమీపంలోని పొదల లోపలికి లాగాడు. వెంటనే పి.డబ్ల్యూ.1 పారిపోయి, ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశారు.

3. చట్టము సెక్షన్ 11 (1) ఆర్/డబ్ల్యూ 12 కింద అప్పీలుదారుపై ఎటువంటి నేరం లేదని. పి. డబ్ల్యు.1 మైనర్ అని సూచించడానికి ప్రాసిక్యూషన్ ఎటువంటి రుజువును దాఖలు చేయలేదు. Ex.P10 ప్రామాణిక- ధృవీకరణ పత్రం దాఖలు చేయబడింది. అయితే, ఆ ప్రామాణిక ధృవీకరణ పత్రం దర్యాప్తు అధికారి ద్వారా గుర్తించబడింది. ఈ ధృవీకరణ పత్రంలో పుట్టిన తేదీ ప్రామాణికమైనదని చెప్పలేము, ఎందుకంటే సంఘటన జరిగినప్పుడు పి. డబ్ల్యు. 1 మైనర్ అని వేరే రుజువు లేదు మరియు నేరారోపణను పక్కన పెట్టాలని అప్పీలుదారు తరపున హాజరైన న్యాయవాది సమర్పించారు

4. మరోవైపు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అప్పీలుదారు పి. డబ్ల్యు. 1 చేతిని పట్టుకుని ఆమెను పొదలలోకి లాగారని, అది లైంగిక ఉద్దేశ్యంతో అతను అలా చేశాడని సూచిస్తుంది, అది చట్టము లోని సెక్షన్ 11

(1) ఆర్/డబ్ల్యూ సెక్షన్ 12 కింద శిక్షార్హమైన నేరం. అందువల్ల, శిక్షను పక్కన పెట్టలేమని పేర్కొన్నారు

5. రికార్డు నుండి చూస్తే, అప్పీలుదారు, పి.డబ్ల్యు.1 కు బావా వరుస అవుతాడు. సాక్షుల విచారణ సమయం లో పి.డబ్ల్యు. 2 కు ఏ3, కొంత నగదు అప్పుగా ఇచ్చిందని, ఆ మొత్తాన్ని చెల్లించకపోవడం పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయని సూచించారు.

6. ప్రాసిక్యూషన్ ప్రామాణిక ధృవీకరణ పత్రం Ex.P10 ను దాఖలు చేసి దర్యాప్తు అధికారి ద్వారా గుర్తించింది. దర్యాప్తు అధికారి సాక్ష్యములో, అతను సర్టిఫికేట్ కోసం కళాశాలను సంప్రదించినట్లు ప్రస్తావించలేదు. ఆ ధృవీకరణ పత్రాన్ని జారీ చేసిన వ్యక్తి ద్వారా ప్రామాణిక ధృవీకరణ పత్రం గుర్తించబడలేదు. కళాశాల ధృవీకరణ పత్రం జారీ చేసిందని పరిగణించినప్పటికి, పేర్కొన్న ధృవీకరణ పత్రంలో పుట్టిన తేదీని నిజమైనదిగా మరియు సరైనదిగా అంగీకరించలేము. పి. డబ్ల్యు. 1 జన్మించిన ఆసుపత్రి నుండి ధృవీకరణ పత్రాన్ని, లేదా పురపాలక ధృవీకరణ పత్రాన్ని, ప్రాసిక్యూషన్ సేకరించి ఉండాలి. పుట్టిన తేదీకి సంబంధించి ఎటువంటి సాక్ష్యము లేనప్పటికి సంఘటన జరిగినప్పుడు బాధితురాలు మైనర్ అని చెప్పలేము. అయితే, ఆమె స్వతగా చేసిన వివరణ ప్రకారం, ఆమె ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది, ఇది సాధారణంగా 17 సంవత్సరాల వయస్సులో పూర్తవుతుంది. వయస్సుకు సంబంధించి ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యము సరైనవిగా పరిగణించలేము.

7. అయితే, అప్పీలుదారు బాధితురాలిని పట్టుకుని పొదల్లోకి లాగారు. అది ఐపీసీ సెక్షన్ 509 కింద శిక్షార్హమైన మహిళ గోప్యతపై అత్యాచారానికి సమానం.

8. ఫలితంగా, చట్టము సెక్షన్ 11 (1) ఆర్/డబ్ల్యూ 12 కింద అప్పీలుదారుడి శిక్షను రద్దుచేసి, ఐపిసి సెక్షన్ 509 కింద నేరానికి అప్పీలుదారుని దోషిగా నిర్ధారించడమైనది. జైలు శిక్షను అప్పీలుదారు ఇప్పటికే అనుభవించిన కాలానికి తగ్గించాము. మిగిలిన తీర్పు భాగం మారకుండా ఉంటుంది.

9. దాని ప్రకారం, క్రిమినల్ అప్పీల్ పాక్షికంగా అనుమతించబడినది. పర్యవసానంగా, ఇతరత్రా దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి మూసివేయబడినాయి.

―――――――――――――

కె.సురేందర్, న్యాయమూర్తితేదీః24.08.2023